www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | బుధ వారం, 21 సెప్టెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-155 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# లిక్కర్ స్కాం కేసులో కీలక ఆధారాలు లభ్యం

శ్రీనివాసరావును లోతుగా ప్రశ్నించిన ఇడి ▪ 200 కోట్లు పంజాబ్ ఎన్నికలకు వెళ్లినట్లు ఆధారాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక ఆధారాలను ఇడి అధికారులు గుర్తించారు. పంజాబ్ ఎన్నికల కోసం ఇక్కడి నుంచే 200కోట్లు ఢిల్లీ నేతలకు చేరాయని భావిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతోంది. ముడుపుల విషయంలో లోతుగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. లిక్కర్ స్కాం కేసులో ఉన్న కంపెనీలకు హైదరాబాద్ కంపెనీల నుంచి భారీగా ముడుపులు అందాయి. శ్రీనివాసరావుకు చెందిన పలు కంపెనీల నుంచే ముడుపులు వెళ్లినట్టు ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ స్కామ్ కేసులో అనూహ్యంగా శ్రీనివాసరావు పేరు తెరమీదకి వచ్చింది. విచారణలో వెన్నమనెని శ్రీనివాస్ రావు నుంచి కీలక విషయాలను ఈడీ రాబట్టింది. సాలిగ్రామ్ ఐటీ కంపెనీ, పవిత్ర ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ షాపింగ్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ సన్ షోరూమ్, గోల్డ్ స్టార్ మైన్స్ అండ్ మినరల్స్ కంపెనీలను శ్రీనివాస్ రావు నిర్వహిస్తున్నారు. లిక్కర్ స్కామ్ ముడుపులు ఈ కంపెనీల నుంచే వెళ్లినట్టు ఈడీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. సాలిగ్రామ్ ఐటీ కంపెనీ రామంతాపూర్‌లో ప్రారంభించిన శ్రీనివాసరావు.. రిజిస్టర్ అడ్రెస్ మాత్రం ఏపీలోని కడప పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో సంబంధం ఉన్న పిళ్ళై, అభిషేక్ రావు, గంద్ర

2వ

## ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చే చర్యలు మృగ్యం

ఉపాధి పెరిగేలా చూడాలంటున్న ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కా తగ్గడం లేదు. ఎల్ఐసి, విశాఖ స్టీల్ లాంటి సంస్థలను అడ్డగోలు ధరలకు అమ్మకం చేశారు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్ఎంసీజీ రంగంలో

3వ

## మునుగోడుపై మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో కెసిఆర్ చర్చ

మంత్రి వెంట వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

అభ్యర్థిత్వంపైనే చర్చించారన్న సమాచారం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** మునుగోడు అభ్యర్థి విషయంలో సిఎం కెసిఆర్ మంత్రి జగదీశ్ రెడ్డతో చర్చించారు. సీఎం కేసీఆర్ పిలుపుతో మంత్రి జగదీష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హుటాహుటిన ప్రగతిభవన్‌కు వెళ్లారు. మునుగోడు ఉప ఎన్నికపై ప్రగతి భవన్‌లో కీలక

2వ

## మైనార్టీ గురుకులంలో ఫుడ పాయిజన్

వాంతులతో ఆస్పత్రిలో చేరిన విద్యార్థులు

అధికారులపై చర్యకు ఎబివిపి ఆందోళన



2వ

**కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** కాగజ్‌నగర్ మైనార్టీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగింది. పురుగుల అన్నం తిని పాఠశాల విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. రాత్రిభోజనం చేసిన తర్వాత 5, 6 తరగతులకు చెందిన 20 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పితో బాధపడ్డారు. దీంతో వెంటనే మిగతా విద్యార్థులు పాఠశాల సిబ్బందికి పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ వాహనాల్లో వారందరినీ స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యార్థులు ధర్నా చేపట్టారు. మెస్ సిబ్బంది మెనూ పాటించడంలేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సార్లు ఈ విషయంపై ప్రిన్స్‌పాల్‌కు ఫిర్యాదు చేస్తే.. ఆయన పట్టించుకోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ బాగోలేదని చెప్పామని, అయినా రాత్రి డిన్నర్‌లో పురుగులొచ్చాయని విద్యార్థులు వాపోయారు. నాణ్యత లేని ఆహారం తింటూ తమ చదువులు ఎలా కొనసాగించాలని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇదిలావుంటే మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద ఏబీవీపీ, బీజేపీ నేతలు ఆందోళన నిర్వహించారు. ఫుడ్ పాయిజన్ కి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భయంతో ఇప్పటి వరకు 125 మంది విద్యార్థులు ఇండ్లకు వెళ్లిపోయారు.

## వీఆర్‌ఏలతో మంత్రి కెటిఆర్ చర్చలు

సమస్యలు పరిష్కరిస్తామని హామీ

2వ

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** రాష్ట్రంలో గత కొద్ది రోజుల నుంచి ఆందోళన నిర్వహిస్తున్న వీఆర్ఏలతో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వీఆర్ఏలకు

## మౌలాలీకి చేరుకున్న ప్రజాసంగ్రామ యాత్ర

సమస్యలపై వినతి పత్రం అందచేసిన గంగపుత్రులు




**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వారికి భవిష్యత్ పై భరోసాను ఇస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ యాత్ర మౌలాలికి చేరుకుంది. ఈసందర్భంగా మౌలాలిలోని మనీషా గార్డెన్స్ లో గంగపుత్రులు ఆయనను కలిశారు. తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు. కులవృత్తులను కేసీఆర్ సర్కారు నిర్వీర్యం చేసిందని బండి సంజయ్‌తో గంగపుత్రులు అన్నారు. గంగపుత్రుల పొట్ట కొట్టేందుకు కేసీఆర్ సర్కార్ జీవో నంబర్ 6 ను తెచ్చిందన్నారు. జీవో నెంబర్ 6 ను

2వ

## దేశం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటోంది



తెలంగాణ పథకాలు తమకూ కావాలన్న ఆకాంక్ష

కెసిఆర్ నాయకుడైతేనే దేశానికి రక్ష

చౌటుప్పల్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి

2వ

**సూర్యాపేట, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ నాయకత్వం

## కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు



2వ

ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో వివేక్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి విమర్శించారు.

## సిఎం కెసిఆర్ అందరి బంధువు



2వ

అన్ని వర్గగాల సంక్షేమం లక్ష్యం

గిరిజన రిజర్వేషన్ పెంచడంపై మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** సీఎం కేసీఆర్ అందరి బంధువని, సబ్బండ వర్గాలకు సాయంగా ఉంటున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అన్ని కులాలు, మతాలు, వర్గాలు, ప్రజలు, ప్రాంతాలకు అతీతంగా అందరి కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు, గిరిజన బంధు ప్రకటించిన

## మంత్రి సత్యవతికి సొంత పార్టీ నుంచే వ్యతిరేకత

దళితబంధు అమలు చేయకుండా రావద్దంటూ నిరసనలు



**ములుగు, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్ ను టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళితులు అడ్డుకున్నారు. దళితబంధు స్కీంలో తీరని అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని మంత్రి కారు ముందు నిరసన చేపట్టారు. మంత్రి కాళు పట్టుకొని దళితులకు న్యాయం చేయాలని వేడుకున్నారు. దళితులకు న్యాయం చేయకుండా ఇక్కడికి ఎవరూ రావద్దని అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్, ప్రజాప్రతినిధులందరూ ఎమ్మెల్యే సీతక్కకు సపోర్టు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాకు సత్యవతి ఏం చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ములుగు గడ్డ పై మంత్రి అడుగు పెట్టొద్దంటూ నినాదాలు చేశారు. వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా మంత్రిని అడ్డుకుని రోడ్డు పైనే బైటాయించారు.

## బాసరలో 26నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



2వ

## సంపాదకీయం

# జాతీయ పంటల విధానం రావాలి

వ్యవసాయంపై జీతాయ విధానంతో ముందుకు సాగాల్సిన అవసరం గుర్తించి ముందుకు సాగాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోకపోతే మరింత ఆహార ఉపద్రవం తప్పదని గుర్తించాలి. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవడంలో కేంద్రరాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలం అయ్యారు. గోదాముల్లో మగ్గుతున్న ధాన్యాన్ని ఉపయోగించ కుంటే అవి ముక్కి పోగలవు. ఏటేటా వాటిని వాడుకుంటూ పోవాలి. కొత్త ధాన్యాన్ని నింపుకోవాలి. అలాగే ఏ రాష్ట్రంలో ఏ పంట వేయాలో పక్కా ప్రణాళిక రూపొందించాలి. దేశంలో 130కోట్ల జనాభాకు ఏ ఆహార ధాన్యాలు ఎంత అవసరం అన్నది మదింపుచేసి, ఆ మేరకు పంటల విధానం అమలు చేయాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమిం చాలి. కరోనాతో ఇప్పుడు నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లిం చేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు. కరువులు వచ్చినా, అధిక వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడుబళు నడుపుతున్నారు. తిరిగి వారిని వ్యవసాయంలో స్థిరపడేలా చేయాలి. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాల పాలయి బ్రతుకునీడ్చలేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధిం చుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓపదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. కరోనాతో ఇప్పుడు అనేక మంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించ గలగాలి. దీంతో మనకు విదేశీ మారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచు కోవాలి. మన రైతుల నే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచు తున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే రుణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు,కమీషన్ ఏజెంట్లు,మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయపక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలులేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకం గా విజృంభిస్తూనే ఉన్నాయి. రైతులను రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చలేక పోయారు. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీ లు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలకు స్వస్తి పలికి నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ది చేయాలి. ఈ క్రమంలోనే దేశంలో ఉన్ననీటి వనరులను ఉపయోగించు కునే క్రమంలో నదీజలాలలకు అడ్డుకట్ట వేసేందుకు అసవర మైన ప్రాజెక్టులను నిర్మించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. ప్రాజెక్టులు అంటేనే ఎటిఎంల లాగా డబ్బులు వసూలు చేసుకునే ప్రయత్నంగా మారిందన్న విమర్శనలు పరస్పరం నేతలే విమర్శించు కుంటున్నారు. ఈ క్రమంలో నదులకు అడ్డకట్ట వేసి నీటిని పొలాలకు మళ్ళించే ప్రయత్నాలు పెద్దగా కానరావడం లేదు. ప్రధానంగా నీటిని సద్విని యోగం చేసుకోవడం, విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారు. ఎపిలో ఎనిమిదేళ్లుగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నత్తనడకన సాగడం చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యం ఏ రకంగా ఉందో చూస్తున్నాం. కాళేశ్వరంలో లక్షకుపైగా కోట్లు కుమ్మరించినా పెద్దగా లాభంకానరావడం లేదు. ఇలాంటి నిర్మాణాలపైనా కఠినచర్యలు తీసుకోవాలి. డబ్బు వృధాకాకుండా చూసుకునే పటిష్ట యంత్రాగం అవసరం. దీనికితోడు పరస్పర విమర్శలతో నేతలు కాలయాపన చేస్తు న్నారు. నీటిని సద్విని యోగం చేయడం ద్వారా దేశంలో తాగు,సాగునీటి అవసరాలను తీర్చే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ క్రమంలో భూమిని సారవంతం చేసుకోవడం, పొలాలకు అవసర మైన నీటిని తరలిం చడం, విద్యుత్‌ను సరఫరాచేయడం, అవసరమైన పంటలను పండించేలా చైతన్యం చేయడం, వ్యవసాయ దిగుమతులకు చెక్ పెట్టడం వంటి తోణ చర్యలతోనే మన వ్యవసాయ రంగం పురోగమించగలదు. ఇందుకు ఎన్ని లక్షల కోట్లయినా ఖర్చు చేయడానికి వెనకాడరాదు. అప్పుడే దేశం ఆర్థికంగా పురోగమించడంతో పాటు, మన ఆహార భద్రతకు ధోకా ఉండదు.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## లిక్కర్ స్కాం కేసులో కీలక ఆధారాలు లభ్యం

(మొదటి పేజి తరువాయి) ప్రేమ్‌సాగర్, సృజన్ రెడ్డిలకు శ్రీనివాస్ కంపెనీల పేరుతో ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసినట్లు తెలుస్తోంది. చార్టెడ్ అకౌంటెంట్ బుచ్చిబాబు ఇంట్లో సోదాల అనంతరమే శ్రీనివాసరావుపై ఈడీ అధికారులు ఫోకస్ పెట్టారు. దోమలగూడ లోని బుచ్చిబాబు నివాసంలో సుదీర్ఘంగా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. బుచ్చిబాబు ఇంట్లో లభించిన హార్డ్ డిస్క్‌లో కీలక సమాచారం ఉన్నట్టు గుర్తించారు. శ్రీనివాసరావు ద్వారానే కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్టు ఆధారాలున్నాయి. కంపెనీల ఏర్పాటుకు సంబంధించి డాక్యుమెంట్లను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పలు ఒప్పంద పత్రాలను ఈడీ క్షుణంగా పరిశీలిస్తోంది. పిళ్ళై, శ్రీనివాసరావు మధ్య జరిగిన సంభాషణలను ఈడీ రిట్రైవ్ చేసింది. సిగ్నల్ యాప్ ద్వారా ఇరువురి మధ్య సంభాషణలు జరిగినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. శ్రీనివాసరావు, పిళ్ళైల నుంచి ఈడీ కీలక సమాచారం సేకరించింది. పంజాబ్ ఎన్నికల సమయంలో ఢిల్లీ పార్టీ నేతలకు 200 కోట్లు ఇచ్చినట్టు ఈడీ ఆధారాలు సేకరించింది. 200 కోట్లు శ్రీనివాసరావు ద్వారానే లావాదేవీలు జరిగినట్టు ఈడి వద్ద ఆధారాలు ఉన్నాయి. 200 కోట్లు లావాదేవీల పైన శ్రీనివాసరావును ఈడీ ప్రశ్నించింది. లిక్కర్ టెండర్ల కోసం చెల్లించారా లేదా మరో దానికా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. ఆడిటర్ బుచ్చిబాబు ఇంట్లో కీలక ఆధారం లభ్యమైంది. లిక్కర్ స్కీమ్ కోసం వేయాల్సిన టెండర్లు ముట్టాల్సిన సొమ్ము కట్టాల్సిన పైసా సమీకరణ చేసుకునట్టు శ్రీనివాస్‌పై ఆరోపణలు ఉన్నాయి. టెండర్ల నుంచి లైసెన్స్ వరకూ రెండు వేల కోట్లు హైదరాబాద్ నుంచి వెళ్లినట్టు ఈడి గుర్తించింది. 18 జోన్‌లకు సంబంధించి తొమ్మిది లిక్కర్ కంపెనీలకు హైదరాబాద్ వ్యాపారవేత్తలకు లింకులున్నాయి. ఈ డబ్బు ఎవరి ఖాతాలో నుంచి వెళ్లిందనే అంశంపై ఈడీ దర్యాప్తు చేస్తోంది.

## మైనార్టీ గురుకులంలో ఫుడ పాయిజన్

(మొదటి పేజి తరువాయి) అడిషనల్ కలెక్టర్ గురుకులానికి వెళ్లి పరిస్థితిపై ఆరా తీయగా అక్కడ ఆయన వాహనాన్ని అడ్డుకున్నారు. విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు పిల్లల తల్లిదండ్రులతో ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో సోమవారం రాత్రి ఫుడ్ పాయిజన్ జరిగింది. 52 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారు. కొన్ని రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని వా÷-డ్గ÷న్ కు చెప్పినా పట్టించుకోకపోవడం వల్లే ఇలా జరిగిందని ఆరోపిస్తూ స్టూడెంట్స్ ఆందోళనకు దిగారు. విషయం బయట ఎవరికీ తెలియకూడదని సిబ్బంది గేటుకు తాళం వేశారు. ఇదంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. రాత్రి పురుగుల అన్నం తిన్నాక ఫుడ్ పాయిజన్ అయ్యిందని స్టూడెంట్స్ చెబుతున్నారు.

## బాసరలో 26నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



(మొదటి పేజి తరువాయి) నిర్మల్,సెప్టెంబర్20(ఆర్ఎన్ఎ): బాసరలో ఈ నెల 26 నుంచి అక్టోబర్ 5 తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. బాసర జ్ఞాన సరస్వతీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల పోస్టర్‌ను దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాసర ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## మునుగోడుపై మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో కెసిఆర్ చర్చ

(మొదటి పేజి తరువాయి) సమావేశం నిర్వహించారు. త్వరలో అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. మునుగోడు నియోజకవర్గంలో నేటినుంచి మండలాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు, వనభోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ కేడర్‌కు కూసుకుంట్ల అభ్యర్థిగా కేసీఆర్ సంకేతాలు పంపించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వేదికగా కూసుకుంట్ల పేరును ప్రతిపాదించేలా సూచనలు చేయనున్నారు. మునుగోడు అభ్యర్థి ఎవరన్న దానిపై గులాబీ నేతల్లో నిన్న మొన్నటి వరకూ ఉత్కంఠ చోటు చేసుకుంది. టికెట్ కోసం ఆశావహులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూశరా?. మునుగోడు టీఆర్ఎస్ టికెట్ను బీసీ నేతలు ఆశించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. బీజేపీ, కాంగ్రెస్ నుంచి బరిలో రెడ్డి సామాజికవర్గ నేతలు ఉన్నారు. అయితే టీఆర్ఎస్ టికెట్ ను సైతం రెడ్డి సామాజిక వర్గానికే ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసేసుకున్నారు. కానీ ఇంత వరకూ ప్రకటించలేదు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ లేదా మండలి చైర్మన్ గుత్తా మధ్య పోటీ నెలకొంది. అయితే కేసీఆర్ మాత్రం కూసుకుంట్ల వైపే మొగ్గ చూపారు. సల ఆధారంగా అభ్యర్థిని కేసీఆర్ ప్రకటించనున్నారు. అయితే వీలైనంత త్వరగా అభ్యర్థిని ప్రకటించాలని స్థానిక నేతలు కోరుతున్నారు.

## సిఎం కెసిఆర్ అందరి బంధువు

(మొదటి పేజి తరువాయి) విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాలకుర్తికి చెందిన పలువురు గిరిజన నేతలు, ప్రజాప్రతినిధులు, హైదరాబాద్‌లో మంత్రి దయాకర్‌రావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి దయాకర్‌రావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగానే త్వరలోనే గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు, గిరిజన బంధువు పథకం అమలవుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ మాట తప్పరని, మడమ తిప్పరన్నారు. సీఎంలాంటి వ్యక్తి మరొకరు దొరకని, ఆయనకు అండగా ఉండాలన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ల కోసం ఆరేళ్ల కిందనే అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తే కేంద్రం ఆ బిల్లుని కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. కొద్ది రోజుల కిందటే ఆ బిల్లే తమ వద్దకు రాలేదని బుకాయించారని, చివరకు వచ్చిందని చెప్పారని, ఈ పరిస్థితుల్లో కేంద్రం ఉంటే ఎలా? అని ప్రశ్నించారు. కేంద్రం కాదన్నా.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే దళితబంధు లాగే గిరిజన బంధు పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారని, ఆయనకు అందరు కృతజ్ఞతలు తెలుపుతూ అండగా ఉండాలని సూచించారు. దేశంలో ఇలాంటి సీఎంలు లేరని, ప్రజలందరి కోసం ఆలోచిస్తున్న ఆయనకు.. ధన్యవాదాలు తెలుపాలన్నారు. సందర్భం వచ్చిన సందర్భంలో అండగా నిలువాలని గిరిజన నేతలు, ప్రజాప్రతినిధులకు మంత్రి సూచించారు.

## దేశం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటోంది



(మొదటి పేజి తరువాయి) వైపే చూస్తున్నారని, ఇలాంటి నాయకుడే తమ కావాలని ఆకాంక్షిస్తున్నారని విద్యాశాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లో అమలవుతున్న పథకాలు దేశంలోనూ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇటీవల రైతు సంఘాల నేతలు వివిధరాష్ట్రాల నుంచి వచ్చి కెసిఆర్‌తో చర్చించారని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన టీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం వనభోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పక్క రాష్ట్రాల ప్రజలు అబ్బుర పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నాయకుడే తమకు కావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ వస్తేనే తెలంగాణలోని పథకాలు తమ రాష్ట్రాల్లో అమలు అవుతాయని ఆశపడుతు న్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఫ్లోరైడ్ రక్కసిని కేవలం ఆరేండ్ల కాలంలోనే రూపుమాపారన్నారు. లక్షల కోట్లతో ఈ ప్రాంతంలో అనేక సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పర చేశారని తెలిపారు. సీఎం ఆకాంక్ష మేరకు మనందరం నడుచుకుందామని, ఏ పిలుపునిచ్చినా కంకణ బద్ధులమై పని చేద్దామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో పార్టీ సభ్యులంతా కలుసుకోవాలనే.. ఆత్మీయ సమ్మేళనం, వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. రైతు అప్పు లేకుండా వ్యవసాయం చేయాలనే రైతుబంధు అందిస్తున్నామన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే దళితబంధు అని పేర్కొన్నారు. గిరిజనుల కోసం గిరిజనబంధు పథకం రూపుదిద్దుకుంటోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్న కార్యకర్తలు టీఆర్ఎస్ కార్యకర్తలని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ కుటుంబ సభ్యుల వరకే ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్నామని అన్నారు. ఒక్క మునుగోడులోనే కాదు రాష్ట్రమంతట ఆత్మీయ సమ్మేళనాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రం మొత్తానికి ఒక తండ్రి లాగా కేసీఆర్ ఉన్నాడని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే టీడీపీలో ఉన్న కేసీఆర్ ప్రశ్నించడం మొదలుపెట్టాడని గుర్తు చేశారు. అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని వాదొద్దని అప్పటి సీఎం చంద్రబాబు ఆంక్షలు పెట్టాడని.. కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో తెలంగాణను సాధించిన నాయకుడు కేసీఆర్ అని మంత్రి కొనియాడారు. కేసీఆర్ రోజుకు 20 గంటలు పని చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను మార్చిందని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. భారత దేశంలోనే నెంబర్ వన్ సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణను చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోని గొప్ప చరిత్రగా నిలిచిందన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని ప్రపంచంలోనే మొదట దళిత బంధు పథకం పెట్టిన ఘనుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. దేశంలో40 ఏళ్లలో ఏ పార్టీ చేయాలేని అభివృద్ధి, తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ 8 ఎండ్లలో చేసి చూపించిందని మంత్రి చెప్పారు. దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తుందని..కేసీఆర్ ఏ పిలుపునిచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మంత్రి జగదీశ్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, మల్లయ్య యాదవ్, భాస్కర్ రావు, కిషోర్ కుమార్, లింగయ్య, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, టీఆర్ఎస్ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గిర్కటి నిరంజన్ గౌడ్, యూత్ అధ్యక్షుడు నారెడ్డి అభినందన్ రెడ్డి పాల్గొన్నారు.

## మౌలాలీకి చేరుకున్న ప్రజాసంగ్రామ యాత్ర



(మొదటి పేజి తరువాయి) వెంటనే రద్దు చేయాలని గంగపుత్రులు డిమాండ్ చేశారు. చేపలు పట్టే వృత్తి గంగపుత్రులకే హక్కుగా ఉండాలన్నారు.గంగపుత్రులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని గంగపుత్రులు పేర్కొన్నారు. వాజ్ పేయి కేంద్రంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు గంగపుత్రులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారని, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం చొరవ తీసుకుని తక్షణమే ఎస్టీ జాబితాలో గంగపుత్రులను చేర్చాలని బండి సంజయ్ కు విజ్ఞప్తి చేశారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కేసీఆర్ ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తానని బండి సంజయ్ ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అన్ని కులాలు, అన్ని వర్గాలలోని అర్హులకు బీజేపీ తప్పక న్యాయం చేస్తుందన్నారు. మౌలాలి మనీషా గా÷-డ్గ÷న్స్ లోనే జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని 'గౌడ్ శెట్టి బలిజ వెల్ఫేర్ అసోసియేషన్' ప్రతినిధుల బృందం కలిసింది. తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన తర్వాత.. 2014లో జీవో నెంబర్ 3 ప్రకారం శెట్టి బలిజ కులాన్ని బీసీ జాబితా నుంచి తొలగించి కేసీఆర్ సర్కారు అన్యాయం చేసిందన్నారు. మమ్మల్ని మీరే ఆదుకోవాలని బండి సంజయ్ కు విజ్ఞప్తి చేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకుని తమ కులాన్ని బీసీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని గౌడ్ శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం కోరింది. సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని బండి సంజయ్ చెప్పారు.

## కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పలపాలు

(మొదటి పేజి తరువాయి) మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో 5వ రోజు ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తరువాత వావిలాల గ్రామంలో వివేక్ బీజేపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వివేక్ వెంకటస్వామి.. కాళేశ్వరం ప్రాజెక్టుతో చుక్క నీరు ఇవ్వకపోగా.. వేల కోట్లు స్వాహా చేశారని విమర్శించారు. కొలువులే ఇవ్వనప్పుడు రిజర్వేషన్లు ఇచ్చి ఏం లాభం అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ అప్పులమయంగా మారిందన్నారు. 60 వేల కోట్ల అప్పుతో వచ్చిన రాష్ట్రం.. ఇప్పుడు 5 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ప్రజలకు ఉద్యోగాలు, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు గానీ.. కేసీఆర్ కొడుకు, కూతురు 100 ఎకరాల్లో ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని ఆరోపించారు. అత్యంత అవినీతిపరుడు కేసీఆర్ అని వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజాధనాన్ని దోచుకుంటున్న కల్వకుంట్ల కమిషన్ రావు ..కాళేశ్వరం పేరుతో వేల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బంగారం అయిందన్నారు. ఒక్కో ఓటుకు రూ.5 వేలు ఇచ్చి కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్నాడని అన్నారు. హుజూరాబాద్ లో కేసీఆర్ గోస వద్దని కారును పంచర్ చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ను ఇంటికి పంపిస్తేనే రాష్ట్ర ప్రజల గోస పోతుందన్నారు. మునుగోడులో గిరిజనుల ఓట్ల కోసమే కేసీఆర్ గిరిజన బంధు అంటుండన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలను ఎన్నిరకాలుగా మభ్య పెట్టినా ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని..మునుగోడులో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. మునుగోడులో ఓడిపోతాననే భయంతోనే పదేపదే కేసీఆర్ జాతీయ రాజకీయాలు అంటుండన్నారు. తెలంగాణను అభివృద్ధిలో కాకుండా అవినీతిలో అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ దేనని వివేక్ అన్నారు.

## వీఆర్ఏలతో మంత్రి కెటిఆర్ చర్చలు



(మొదటి పేజి తరువాయి) అమలుకు సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారని స్పష్టం చేశారు. త్వరలోనే వీఆర్ఏల సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పారు. ప్రభుత్వం, వీఆర్ఏలు వేర్వేరు కాదని పేర్కొన్నారు. వీఆర్ఏలో ఆందోళనలు విరమించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి కేటీఆర్‌కు వీఆర్ఏ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని మంత్రిని కోరామని వారు పేర్కొన్నారు. వీఆర్ఏల సమస్య 25 వేల కుటుంబాలతో ముడిపడి ఉందని చెప్పారు.

# కృష్ణా ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద

శ్రీశైలం, సాగర్ జలాశయాలకు నీటి రాక

జూరాల నుంచి వచ్చిచేరుతున్న వరద

శ్రీరాంసాగర్, తాలిపేరు జలాశయాలకు ప్రవాహం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** కృష్ణా ప్రాజెక్టులతో పాటు రాష్ట్రంలో గోదావరి తదితర ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుల్లోకి వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలానికి 2,56,076 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. దీంతో ఆరుగేట్లను పదిఅడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.90 అడుగుల నీరున్నది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎగువనున్న జూరాల ప్రాజెక్టుకు 22.21లక్షల క్యూసెక్కుల ఉండగా.. అధికారులు 45 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. అవుట్ ఎ÷-లో 2,21,266 క్యూసెక్కులుగా ఉన్నది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.750 టీఎంసీలు నిల్వ ఉన్నది. నాగార్జున సాగర్‌కు ఎగువ నుంచి వరద కొనసాగుతున్నది. దీంతో డ్యామ్ పదిగేట్లను ఎత్తి 1.49లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. సాగర్‌లో ప్రస్తుతం నీటిమట్టం 589.90 అడుగులు ఉండగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 310.55 టీఎంసీల నీరున్నది. జలాశయానికి 1.95లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. అదేస్థాయిలో అవుట్ ఫ్లో ఉన్నది. నిజామాబాద్ జిల్లాలో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 1.12లక్షల క్యూసెక్కుల ఇన్ఎ÷-లో వస్తుండగా.. 1.30లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా.. పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతున్నది. గరిష్ఠ నీటిమట్టం 90 టీఎంసీలు కాగా.. జలాశయంలో 89టీఎంసీలు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో అధికారులు ప్రాజెక్ట్ 25 గేట్లు ఎత్తి 2 లక్షల 41 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో 2 లక్షల 34 వేల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 19.050 టీఎంసీలుగా ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ముందస్తుగానే అధికారులు తాలిపేరు ప్రాజెక్ట్ 9 గేట్లను 3 అడుగుల మేర ఎత్తి 18,365 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేశారు.

## పోడు భూములపై సత్వర చర్యలు తీసుకోవాలి

జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో రేగా



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** పోడు భూముల సమస్య పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అనుసరించి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసింది. అందులో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. కలెక్టరేట్‌లో పోడు భూముల జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ..జిల్లాలో అటవి సంపదను సంరక్షించుకోవడంతో పాటు అర్హులైన పోడు సాగుదారులకు హక్కు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, జెడ్పీ చైర్ పర్సన్ కోరం కనకయ్య, భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు జిల్లా ఫారెస్ట్ అధికారి రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## ఓట్ల కోసం అబద్దాల చెప్పేవారిని దూరం పెట్టండి

బిజెపి నేతల మాటలను నమ్మితే ఆగంకాక తప్పదు

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి హరీష్



**సిద్దిపేట, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ఓట్ల కోసం జూటా మాట్లాడే పార్టీల మాటలు నమ్మొద్దు అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. బిజెపి వాళ్ల మాటలు నమ్మితే ఆగం అవుతామని అన్నారు. ఒక్క మంచి పనీ చేయలేని వారు ఇక్కడ రాజకీయాలుచేస్తున్నారని మండిపడ్డారు. కొండపాక మండలంలో మంత్రి హరీశ్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. లబ్దిదారులకు ఆసరా నూతన పెన్షన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు ట్యాంకర్లతో చెరువులు నింపుకున్న పరిస్థితులు ఉండేవి. కానీ, నేడు తెలంగాణ రాష్ట్రంలో చెరువులన్నీ నిండు కుండలా మారాయన్నారు. తాగడానికి గుక్కడు నీళ్లు లేక కష్టపడ్డ సిద్దిపేట జిల్లా ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రాజెక్టల నిర్మాణాలపై ప్రతిపక్షాలు గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో ఏడాదికి రెండు సార్లు వరి పంట సాగు అవుతుందని పేర్కొన్నారు. నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. నాడు ఉపాధి కోసం వలస వెళ్లిన తెలంగాణలో నేడు వలస కూలీలు వచ్చి జీవనోపాధి పొందుతున్నారని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణలో అమలవుతున్న ఉచిత సంక్షేమ పథకాలు రద్దు చేయాలని బీజేపీ వాళ్లు అనడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ దవాఖానలల్లోనే మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతాయన్నారు. అనంతరం జప్తి నాచారంలో రూ.50లక్షలతో ఎసీ,గౌడ సంఘం భవనాలు మంజూరు చేశారు.



## 105 కిలోల గంజాయి పట్టివేత

**ములుగు, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ములుగు జిల్లా మీదుగా హైదరాబాద్, మహారాష్ట్రలకు తరలిస్తున్న 105 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్‌లో మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహబూబాబాద్‌కు చెందిన భూక్య అజయ్ కుమార్, భూక్య రమేష్, గుగులోత్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో రూ.10 లక్షలు చెల్లించి 105 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. గంజాయిని కారులో ములుగు జిల్లా మీదుగా తరలిస్తుండగా వెంకటాపురం సీఐ శివప్రసాద్, ఎస్ఐ తిరుపతి వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి పట్టుబడినట్లు ఎస్పీ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, ఎవరైనా గంజాయిని సాగు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## రైలు ఢీకొని ముగ్గురు ట్రాక్ కార్మికులు మృతి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** జిల్లాలోని చీకురాయి సమీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్ మరమ్మతులు చేస్తున్న ముగ్గురు రైల్వే కార్మికులను రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రైల్వే ఉద్యోగి, ఇద్దరు కాంట్రాక్టు కార్మికులు మృతి చెందారు. రైలు ఢిల్లీ నుంచి బెంగళూరుకు వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం మేరకు సంఘటనాస్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి

కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

**మేడ్చేల్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగారం, దమ్మాయిగూడలో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాగారం మున్సిపాలిటీలో రూ. 8 కోట్లతో చేపట్టనున్న నాల పైప్‌లైన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి మొదలు పెడుతామని చెప్పారు. వర్షాకాలంలో మంపు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుకుండా ప్రభుత్వం కోట్ల రూపాయిలు కేటాయించిందని, ఈ నిధులతో వచ్చే వర్షా కాలంలో లోపు పైప్‌లైన్ పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మున్సిపాలిటీలలో ఎలాంటి సమస్యలు లేకుండా అంతర్గత మురికి కాలువలు, సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జవహర్ నగర్ మేయర్ కావ్య, నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత, కమిషనర్లు వాణిరెడ్డి, స్వామి, హెచ్ఎండీఏ అధికారులు వెంకటరమణ, పద్మ, వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ధరణితో లక్షలాది రైతులకు ఇబ్బందులు

రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసిన కెసిఆర్: ఈటెల

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ధరణితో లక్షల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ధరణిలో తప్పులతడకగా భూముల వివరాలు ఉన్నాయని.. 18లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ రైతుల కోసం పెట్టారా..లేక డబ్బులు సంపాదించడానికి పెట్టారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అక్రమ భూదందాలకు సీఎం కేసీఆరే రూపకర్త అని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన పెద్ద మోసమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భూరికార్డుల సమస్యలే ఉన్నాయని.. సీఎం కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థను ఆగం చేశారని మండిపడ్డారు. భూరికార్డుల తిప్పలు లేకుండా చేస్తానని కేసీఆర్ గొప్పలు చెప్పారని..రెవెన్యూ రికార్డులు బాగా చేశారని ఉద్యోగులకు నెలజీతం బోనస్ కూడా ఇచ్చారన్నారు. ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చేసరికి తప్పంతా ఉద్యోగులదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మహిళ ఎమ్మార్వోపై పెట్రోల్ పోసి తగలబెట్టిన నీచ చరిత్రకు కారకుడు కేసీఆర్ అని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా గండిపేటలో వేల కోట్లు విలువ చేసే వెయ్యి ఎకరాల భూమిని ప్రగతిభవన్ తో సంబంధం ఉన్నవాళ్లు కబ్జా చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. భూముల వివరాలను భద్రపరిచే బాధ్యతలను అన్ని రాష్ట్రాలు ఎన్ఐసీకి అప్పగిస్తే.. కేసీఆర్ మాత్రం రాష్ట్రానికి సంబంధించిన భూ రికార్డులను ఫిలిప్పిన్స్ కంపెనీ చేతిలో పెట్టారని అన్నారు.

## జిహెచ్ఎంసి సమావేశాల్లో రభస

వాడీవేడీగా సమావేశంలో చర్చ

పన్నులు వసూళ్లు, కాంట్రాక్టర్లకు చెల్లింపులపై చర్చ

అధికార కార్పోరేటర్ల తీరుపై విపక్ష సభ్యుల ఆగ్రహం

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** జీహెచ్ఎంసీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ మీటింగ్ రసాభాసగా మారింది. టీఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్ల అంశంపై గొడవ తలెత్తింది. దీంతో బీజేపీ కార్పొరేటర్లు పోడియంను చుట్టముట్టారు. టీఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్లను మన్నే కవిత పొగిడారు. సిద్దాంతాలు నచ్చి టీఆర్ఎస్‌లో చేరానని బాబా ఫసియుద్దీన్ తెలిపారు. బీజేపీ కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలు పోడియంను చుట్టుముట్టడంతో మేయర్ సభను వాయిదా వేశారు. దీంతో సభ ఐదు నిమిషాల పాటు వాయిదా పడింది. అనంతరం జీహెచ్ఎంసీలో పన్నుల వసూళ్లపై చర్చ జరిగింది. ఈనెల 17వ తేదీన బంజారాహిల్స్‌లో కుమ్రంభీం ఆదివాసీ భవన్, సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారా భవన్ లను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు.. టీఆర్ఎస్ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభను భజన కార్యక్రమంగా మారుస్తున్నారంటూ ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామంటూ చెప్పిన జీహెచ్ఎంసీ.. కనీసం కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేకపోతోందంటూ మండిపడ్డారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్న జీహెచ్ఎంసీ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం నిధులు తీసుకుని రాలేకపోతోందన్నారు. అప్పులు తెచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. కనీసం విధి దీపాల నిర్వహణ కూడా జీహెచ్ఎంసీ సక్రమంగా చేపట్టడం లేదన్నారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. చార్మినార్ జోన్‌లో 50 శాతం మాత్రమే పన్నులు వసూలు చేస్తున్నారని బీజేపీ కార్పొరేటర్ పేర్కొన్నారు. ఎల్బీ నగర్ నుంచి 284 కోట్లు, చార్మినార్ జోన్ నుంచి కేవలం 102 కోట్లు మాత్రమే వసూలు చేశారన్నారు. పన్నులు వసూలు అయిన ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని బీజేపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం భవనాలకు సంబంధించిన పన్నులు ఎందుకు వసూలు చేయడం లేదని బీజేపీ కార్పొరేటర్ వంగా మధుసూధన్ రెడ్డి పేర్కొన్నారు. హాస్పిటల్స్, స్కూల్స్, పోలీస్ స్టేషన్లకు సంబంధించి 1996 నుంచి 3 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ లోకేష్ కుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ భవనాల బకాయిలు ఎలా వసూలు చేయాలన్న దానిపై ఆలోచిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బల్దియా సమావేశాలను కామెడీ షో చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ విజయారెడ్డి పేర్కొన్నారు. మన్నే కవిత టీఆర్ఎస్ పార్టీ భజన చేయడానికి సభను వాడుకుంటున్నారని ఆరోపించారు. మెప్పు పొందేందుకు మన్నే కవిత.. కేసీఆర్, కేటీఆర్ భజన చేస్తున్నారన్నారు. అలాంటి వాళ్ళపై చర్యలు తీసుకోవాలని విజయారెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు.. బీజేపీ కార్పొరేటర్లు నిరసన తెలుపుతూ జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాలకు ర్యాలీగా వెళ్లారు. జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మద్దతుగా కౌన్సిల్ సమావేశానికి వెళ్లారు. 'నువ్వు పోరాటం చేయి.. నీకు మా మద్దతు ఉంది' అంటూ జైస్వాల్ నినదించారు. ఇటు కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్లకార్డులు పట్టుకుని జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాలకు హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి కూడా కాంగ్రెస్ కార్పొరేటర్లతో పాటు సమావేశానికి హాజరయ్యారు.

## దేశంలో నీటియాజామన్య లోపం

ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా ఎనిమదేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగుతున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** సాధించిందని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. 20 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సిద్ధమైంది. 22న షెడ్యూల్ విడుదల కానుండడంతో హడావిడి మొదలయ్యింది. ఈ ఎన్నికను పారదర్శకంగా నిర్వహిస్తామని.. ఎవరైన పోటీ చేయొచ్చని ఇప్పటికే ఆ పార్టీ తెలిపింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ తెలుపగా..ఈ పోటీలో రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అశోక్ గెహ్లాట్ మాత్రం ఈ ఎన్నికల్లో పోటీచేసేలా రాహల్ గాంధీని ఒప్పించడమే తన మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. పార్టీ పగ్గాలు అశోక్ గెహ్లాట్‌కు అప్పగించేందుకు అధిష్ఠానం సిద్ధం.

## గుజరాత్‌లో పాత పెన్షన్ అమలు చేస్తాం

అధికారంలోకి రాగానే సత్వర నిర్ణయం: కేజ్రీవాల్

**అహ్మదాబాద్, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** గుజరాత్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పాత పెన్షన్ పథకాన్ని (ఓపీఎస్) పునరద్ధరిస్తామని ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వడోదరలో ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో ఓపీఎస్ అమలు చేయాలని కోరుతూ చాలా రోజులుగా ప్రభుత్వ ఉద్యోగులు పోరాడుతున్నారని, పంజాబ్‌లో ఓపీఎస్ అమలుకు తమ సీఎం భగవంత్ మాన్ ఆదేశాలు జారీ చేశారని, గుజరాత్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఇక్కడ కూడా ఓపీఎస్ అమలు చేస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. 2004లో పాత పెన్షన్ పథకానికి స్వస్తి చెప్పి నేషనల్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. ఓపీఎస్‌లో ఉద్యోగి చివరి జీతంలో సగం పెన్షన్‌గా అందిస్తారు. ఈ మొత్తం వ్యయం ప్రభుత్వం భరిస్తుంది. ఇక గుజరాత్‌లో తమ ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపడితే మద్యం విధానం యధాతథంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గుజరాత్ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం కాంగ్రెస్, బీజేపీలకు లేదని ఆరోపించారు. వడోదర ఎయిర్‌పోర్ట్ వెలుపల మోదీకి అనుకూలంగా నినాదాలు చేయడం పట్ల కేజ్రీవాల్ స్పందిస్తూ కొద్దిమంది తనకు వ్యతిరేకంగా, మోదీకి జైకొట్టడం వల్ల తమ పార్టీకి ఎలాంటి నష్టం చేకూరదని స్పష్టం చేశారు. భగవంత్ మాన్ నాయకత్వంలో పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం పలు విజయాలు

## 20 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక

గెహ్లాట్‌ను రంగంలోకి దింపే యోచనలో నేతలు

## ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు ● ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవా ల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కరోనా వేళ ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులుకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు.

## జాతీయ వెలమ సంఘం ఎన్నికల్లో నల్గొండ వాసి ఘనవిజయం



**చండూరు, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** అఖిలభారత వెలమ అసోసియేషన్ (AIVA–ఐవా) ఎన్నికలు ఈనెల 18వ తారీకున జరిగాయి, ఆ ఎన్నికల్లో నల్గొండ జిల్లా చండూరు మండల తుమ్మలపల్లి గ్రామానికి చెందిన యత్తపు మధుసూదనరావు గెలుపొందారు. కృష్ణమనేని పాపారావు క్యాడర్లో ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా పోటీ చేసి బంపర్ మెజార్టీతో విజయం సాధించారు. పాపారావు వర్సెస్ భాస్కర్ రావు అధ్యక్షులుగా జరిగిన ఈ ఎన్నికల్లో హోరాహోరీ పోటి నెలకొన్నది. ఈ పోటీలో పాపారావు ప్యానెల్‌లో జనరల్ సెక్రటరీ మినహా మొత్తం క్యాడర్ విజయం సాధించారు. యత్తపు మధుసూదనరావు 3995 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. తాన విజయం పట్ల నల్గొండ జిల్లా రాజకీయ ప్రముఖులు ఫోన్ ద్వారా అభినందించారు. తాన సొంత గ్రామం తుమ్మలపల్లి గ్రామంలో తన అనుచరులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ బాణాసంచా పేల్చి పండుగ చేసుకున్నారు.

## హైకోర్టు తీర్పును ఉల్లంఘించిన సిఐడి అధికారులు

వర్చువల్‌గా విచారణ జరపాలని కోర్టు గతంలోనే చెప్పింది

మీడియాతో ఎంపీ రఘురామ కృష్ణంరాజు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** సీఐడీ విచారణకు తాను రాలేదని డీఐజీ సునీల్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చారని, సీఐడీ అధికారులు హైకోర్టు తీర్పును ఉల్లంఘించారని ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ కోర్టులో తన తరఫు న్యాయవాది స్పష్టంగా చెప్పారని, తనను కట్టేసి కొట్టారని....వర్చువల్‌గా విచారణ జరపాలని కోర్టు గతంలో చెప్పిందన్నారు. కోర్టులో తాను వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉందన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్ కట్టుకథలు చెప్తున్నారని, ఆరు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇప్పుడు నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నారని రఘురామ అన్నారు. సర్వేలన్నీ వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నాయని, 30, 40 సీట్లు మాత్రమే వచ్చేలా ఉన్నాయన్నారు. సభలో విపక్షాలు ఆందోళన చేస్తే గెంటేయడానికి మంచి స్పీకర్ ఉన్నారని, సీఎం జగన్ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో అని కొందరిని అడిగానని.. పిట్టలదొర మాటలు ఎవరు నమ్ముతారని అంటున్నారనన్నారు. పోలీసులు, టీచర్ల నియామకాలు లేవని.. వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచి ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయలేదని ఆరోపించారు. కీయా పరిశ్రమ, అపోలో టైర్స్ చంద్రబాబు నాయుడు హయాంలో వచ్చినవేనన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా పరిశ్రమలు తరలి పోయాయని ఎద్దేవా చేశారు. 2019లో జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడున్నర ఏళ్ల నుంచి ఫైనాన్స్ కమిషన్ లేదని రఘురామ విమర్శించారు. రాజధానిపై సీఎం జగన్ గతంలో చిలకపలుకులు పలికారని, రాజధానిలో ఇల్లు కట్టుకున్నాని అన్నారని, హైదరాబాద్‌ను మించిన రాజధాని నిర్మిస్తామని గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు.

## ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

(మొదటి పేజీ తరువాయి) విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2–3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. కష్ట కాలంలోనూ బ్యాంకులు తమ బుద్ధి పోనిచ్చుకోలేదు. అనేక బ్యాంకులు డెబిట్, క్రెడిట్ కార్డులు తొలగించి, మరిన్ని డిజిటల్ చెల్లింపు విధానాలను అమల్లోకి తీసుకు రావాలని యోచిస్తున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించాలని చూస్తోంది.

## ధ్యానం...యోగాతో నిరంతర శక్తి (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల, సెప్టెంబర్ 20 (సమ సమాజం):** మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారో గ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.




# చలన చిత్రం

## ధూత వెబ్ సిరీస్‌లో నాగచైతన్య



## పొన్నియన్ సెల్వన్‌లో త్రిషలుక్స్ అదుర్స్

త్రిష రాజకీయాల్లోకి వస్తుందంటూ ఇటీవలే ప్రచారం జరిగింది. ఆ తర్వాత అదేం లేదంటూ ఖండించారు. మళ్లీ ఏదో బ్రేకప్ జరిగింది...అందుకే ఇన్‌స్టాలో పోస్టు పెట్టిందంటూ మరో ప్రచారం. ఇలా వెండితెరపై కాకపోయినా.. వార్తల్లో మాత్రం ఎప్పుడూ కనపడుతూ, వినపడుతూనే ఉంది త్రిష. తాజాగా పొన్నియన్ సెల్వన్‌లో త్రిష లుక్ అదుర్స్ అంటూ అభిమానులు సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ సినిమాతో మళ్లీ టాప్‌లీగ్‌లోకి వస్తుందంటూ ఫ్యాన్‌క్లబ్‌లు ప్రచారం హోరెత్తిస్తున్నాయి. నిజమే అన్నట్లుగా పొన్నియన్ సెల్వన్ తర్వాత మరో రెండు భారీ సినిమాలకు త్రిష సైన్ చేసిందంటూ ఫిలింసర్కిల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో ఇటీవలే విక్రమ్ చిత్రంతో హిట్ కొట్టిన లోకేష్ కనగరాజ్ సినిమా కూడా ఉందని అంటున్నారు. ఏదేమైనా ఇంత ఎక్కువ కాలం హీరోయిన్‌గా ఉంటూ ఏమాత్రం క్రేజ్‌తగ్గని హీరోయిన్ ఎవరంటే.. మొదట వినిపించే పేర్లలో త్రిష కూడా ఒకటి అని చెప్పుకోవచ్చు.



లవ్‌స్టోరీ', 'బంగార్రాజు' వంటి వరుస బ్యాక్ టు బ్యాక్ హిట్లతో జోరు మీదున్న నాగచైతన్య స్పీడుకు 'థాంక్యూ' చిత్రం బ్రేకులు వేసింది. విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 22న విడుదలై మిక్స్డ్ టాక్ తెచ్చుకుంది. నాగచైతన్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఫేయిల్యూర్‌గా మిగిలింది. కథ, కథనం స్లోగా ఉండటం, విక్రమ్‌కుమార్ మార్క్ ఎక్కడా కనిపించకపోవడం సినిమా ఫేయిల్యూర్‌కు పెద్ద కారణం అంటూ పలువురు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం విక్రమ్ కుమార్ దర్శకత్వంలోనే 'ధూత' అనే హారర్ వెబ్ సిరీస్‌లో నటిస్తున్నాడు. ఇది షూటింగ్ దశలో ఉండగానే నాగచైతన్య తన నెక్ట్స్ చిత్రాన్ని పట్టాలెక్కించాడు. ఇటీవలే 'మానాడు'తో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన వెంకట్ ప్రభు దర్శకత్వంలో చైతన్య తన తదుపరి చిత్రాన్ని చేయనున్నాడు. ప్రీ ప్రొడక్షన్ పనులను పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా ఓ బిగ్ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ సినిమా షూటింగ్ బుధవారం ప్రారంభం కానున్నట్లు ప్రీ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రీ లుక్ పోస్టర్‌తోనే సినిమాపై ఆసక్తిని క్రియేట్ చేశారు. ఈ చిత్రంలో నాగచైతన్య పోలీస్ అధికారిగా కనిపించనున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస్ చిత్తూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.



## మాస్కో చలనచిత్రోత్సవంలో పుష్ప

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటీవ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పుష్ప'. భారీ అంచనాల మధ్య గతేడాది డిసెంబర్ 17న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీని సృష్టించింది. ముఖ్యంగా హిందీలో ఎలాంటి అంచనాల్లేకుండా విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. పోటీగా '83', 'స్పైడర్‌మ్యాన్ నో వే హోమ్' వంటి సినిమాలు ఉన్నా..పుష్ప ధాటికి వాటి కలెక్షన్స్ దారుణంగా పడిపోయాయి. సుకుమార్ టేకింగ్, విజన్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇక బన్నీ తన యాక్టింగ్, మేనరిజంలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాడు. బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం రూ.350 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి గతేడాది ఇండియాస్ హైయెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ఇప్పటికే ఈ చిత్రం పలు అవార్డులను గెలుచుకుంది. కాగా ఈ చిత్రం మరో అరుదైన ఘనతను సాధించింది.మాస్కోలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో, ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల విభాగంలో ఈ ఏడాది పుష్ప ఎంపికైంది. ఇక పుష్ప రికార్డుల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో బన్నీకి జోడీగా రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. మలయాళ స్టార్ హీరో ఫాహద్ ఫాజిల్ ప్రతినాయకుడి పాత్రలో నటించాడు. ఈ చిత్రంతో అల్లుఅర్జున్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం సౌత్, నార్త్ అని తేడా లేకుండా ఈ మూవీ సీక్వెల్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న పుష్ప-2 త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టనుంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in